ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 కుమరం భీం
గురువారం 3 ఆగస్టు 2017




తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

● అంగన్‌వాడీ కార్యకర్తలకు డీడబ్ల్యూఓ సావిత్రి పిలుపు 9లో



తల్లి పాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ సావిత్రి



తోడుకున్నోడికి తోడుకున్నంత..

- యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా
- నిద్రపోతున్న నిఘా
- వట్టిపోతున్న వాగులు, వంకలు
- మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీసు అధికారులు

కుమరంభీం జిల్లాలో యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా కొనసాగుతోంది. అక్రమార్కులు ఇష్టం వచ్చిన రీతిలో తవ్వేస్తూ వాగులు, వంకలను లూటీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు అన్ని మండలాల్లో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. జిల్లాలో అధికారికంగా ఇసుక రీచ్‌లను గుర్తించకపోయినప్పటికీ అవసరాల సాకుతో రెవెన్యూ కార్యాలయాల వద్ద నామ మాత్రపు రుసుం చెల్లించి పర్మిట్‌ల పేరుతో అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, ప్రాణహిత పరివాహక ప్రాంతమైన బెజ్జూ.రు, కౌటాల, దహెగాం, పెంచికలపేట, రెబ్బెన, సిర్పూర్(టి) తదితర మండలాల్లో ఈ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఆసిఫాబాద్ పెద్ద వాగు మొదలుకుని దహెగాం మండలం ఎర్రవాగు వరకు స్మగ్లర్లు ముఠాలుగా ఏర్పడి దర్జాగా ఎక్స్‌కవేటర్లు, డోజర్లతో ఇసుక దందాకు పాల్పడుతున్నారు. ఈ దందా బాహాటంగా కొనసాగుతున్న అటు మైనింగ్ అధికారులు గానీ, రెవెన్యూ , పోలీసు అధికారులు గానీ నియంత్రించక పోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

9లో

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి 5లో

కేసీఆర్ కిట్లతో ప్రసవాలకు ఊపు

● ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన కాన్పులు

● ఆరోగ్య కేంద్రాల్లో పెరిగిన గర్భిణుల నమోదు

● రెండు నెలల్లో 401 మందికి అందజేత



కేసీఆర్ కిట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కలెక్టర్ చంపాలాల్(ఫైల్)

రాష్ట్ర సర్కారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన కేసీఆర్ కిట్ మాతృమూర్తులకు సౌలభ్యంగా ఉన్నాయి. నెల నెలా ప్రసవాల సంఖ్య పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని చోట్ల గర్భిణుల నమోదు గతంలో కంటే పెరుగుతున్నట్లు ఆరోగ్య కార్యర్తలు చెబుతున్నారు. ఈ మేరకు రెండు నెలల్లో జిల్లాలో ప్రభు త్వ ఆసుపత్రుల్లో 416 ప్రసవాలు జరుగగా 401 మందికి కేసీఆర్ కిట్లు అందజేశారు.

\- బెజ్జూరు

6లో

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

విద్యాభివృద్ధికి కృషి

● మంచిర్యాల జిల్లా విద్యాధికారి రవికాంత్‌రావు

మందమర్రి : మంచిర్యాల జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేసి, రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామని డీఈఓ రవికాంత్‌రావు చెప్పారు. ఈమేరకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.



ఆంధ్ర జ్యోతి: జిల్లాలో ఎన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి? వాటిలో విద్యాబోధన ఎలా సాగుతున్నది?

అధికారి: జిల్లాలో 671 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా విద్యాబోధన సాగుతున్నది. ఈమేరకు పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. జిల్లాను విద్యాభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడంతో పాటు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి : ప్రభుత్వం పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడం లేదనే ఆరోపణలున్నాయి?

అదికారి: ప్రతి ప్రభుత్వపాఠశాలలో మెనూ ప్రకారం, విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. వారానికి మూడు రోజులు కోడిగుడ్లు అందజేస్తున్నాం. కూరగాయలతో కూడిన భోజనం పెట్టేలా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచిస్తున్నాం. మెనూ పాటించని భోజన నిర్వాహకులపై అవసరమైతే చర్యలు తీసుకుంటాం. జిల్లావ్యాప్తంగా 51వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.

ఆంధ్రజ్యోతి: పాఠశాలల్లో హరితహారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారా?

అధికారి: జిల్లావ్యాప్తంగా హరితహారంలో భాగంగా పాఠశాలల్లో 15వేల మొక్కలు నాటాలని మాకు లక్ష్యం విధించారు. ఇప్పటికే 13,500 మొక్కలను నాటాము. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే విధంగా హరితదళాలను(గ్రీన్ బ్రిగేడ్) ఏర్పాటు చేశాం. ప్రతి 50 మంది విద్యార్థులకు ఒక బ్రిగేడర్ ఉంటారు. వీరి ఆధ్వర్యంలో మొక్కలకు నీరు పోయడంతోపాటు వాటిని పెంచి పెద్దచేస్తారు.

ఆంధ్రజ్యోతి : జిల్లావ్యాప్తంగా ఈ విద్యాసంవత్సరం ఎన్ని పాఠశాలల్లో ఆంగ్ల బోధనకు అనుమతిచ్చారు?

అధికారి : జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు 30కి పైగా ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్లబోధనకు అనుమతులు ఇచ్చాం. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల బోధన కొనసాగుతుంది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు బోధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మందమర్రిలో కేకే-5, ఫిల్టర్‌బెడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సమష్టి కృషి ఫలితంగా పెద్దసంఖ్యలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రస్తుతం 300 మంది విద్యార్థులు చదువుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం కూడా మరికొన్ని పాఠశాలల్లో ఆంగ్ల బోధనకు అనుమతిస్తాం.

పంటచేలకు పురుగుల మందు పిచికారీ చేసే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవా లి. లేదంటే విషప్రభావానికి లోనయ్యే ప్రమాదముంటుంది. పురుగుల మందులు త యారయ్యే కర్మాగారాలు, నిల్వ ఉండే గిడ్డంగుల్లో పనిచేసే కార్మికులతో పోలిస్తే, పంట చేలకు పిచికారీ చేసే రైతులపైనే అధిక ప్రభావం పడుతుంది. సరైన రక్షణ చర్యలు తీసుకోకపోతే తక్షణం, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. ఈ క్రమంలో మందుల పిచికారీ సందర్భంగా విషప్రభావానికి లోనైన వ్యక్తికి అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి భైంసా ఏడీఏ అమరేశ్‌కుమార్ వివరించారు.

- భైంసా



పురుగు మందు పిచికారీ చేస్తున్న రైతు

పురుగుల మందు ప్రభావానికి గురైతే

● ప్రాథమిక చికిత్స తప్పనిసరి..

● చర్మం ద్వారా..

పంట చేలపై మందులు పిచికారీ చేసేటప్పుడు శరీరంపై పడితే చర్మం ద్వారా విషపదార్థం లోపలికి చొచ్చుకుపోతుంది. పుండ్లు, గాయాలు ఉంటే మరింత సులభంగా ప్రవేశిస్తుంది.

● ముక్కు ద్వారా..

పురుగుమందులు పిచికారీ చేస్తున్నప్పుడు వెలువడే రసాయనాలు, గాలిలో కలుస్తాయి. ఇది ముక్కు ద్వార నేరుగా శరీరంలోకి ప్రవేశించి హానిచేస్తుంది.

● నోటి ద్వారా ..

పురుగుమందులను ముట్టుకున్నప్పుడు లేదా వాడిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. సబ్బుతో బాగా కడిగాకే ఆహారపానీయాలు తీసుకోవాలి. పైనపైన కడిగి తినప్పుడు పురుగుమందు అవశేషాలు నోటి ద్వారా శరీరంలోపలికి వెళ్తాయి. తద్వారా ఒక్కోసారి మరణం కూడా సంభవిస్తుంది.

● ప్రథమ చికిత్స..

చర్మం మీద పురుగుల మందు పడిన



ప్పుడు వెంటనే శుభ్రమైన నీరు, సబ్బుతో పలుమార్లు కడుక్కోవాలి. కంటిలోపడినప్పుడు కూడా జాగ్రత్తగా నీటితో శుభ్రం చేసుకోవాలి. చికిత్స కోసం వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. బట్టలపై పడినప్పుడు ఉతికి శుభ్రం చేసిన తర్వాతే ధరించాలి.

● ముక్కు ద్వారా పురుగుల మందు శరీరంలోకి వెళ్లినప్పుడు గాలి ధారాళంగా వచ్చే ప్రదేశంలో ఉంచాలి. శ్వాసతీసుకోవడం కష్టమైనా, పూర్తిగా ఆగిపోయినా వెంటనే కృత్రిమ శ్వాస ఇవ్వాలి. ఆరోగ్యకరమైన వ్యక్తి ఎవరైనా తన నోటి ద్వారా బాధితుడి నోటిలోకి గాలిని ఊది ఊపిరిపోయొచ్చు. విష ప్రభావానికిలోనైన వ్యక్తిని వీలైనంత త్వరగా వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి.



● నోటి ద్వారా విషం ప్రవేశించినప్పుడు లక్షణాలను బట్టి వెంటనే వాంతి చేయించాలి. గ్లాసు వేడి నీళ్లలో ఒక స్పూను ఉప్పు లేక ఆవాలపొడి కలిపి తాపించాలి. గొంతులో వేళ్లు పెట్టి కక్కించాలి. కడుపులోని పదార్థం ఖాళీ అయ్యే దాకా ఇలా చేస్తూనే ఉండాలి. 8 గ్రాముల చార్‌కోల్, 4 గ్రాముల మెగ్నీషియం ఆక్సైడ్ రసాయనాలను అరగ్లాసు వేడి నీళ్లలో కలిపి తాగించాలి. పాలు, గుడ్డులోని తెల్లసొనా ఇస్తే జీర్ణాశయం లోపలి భాగానికి హాని కలగదు. వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే జీర్ణాశయం, చిన్నపేగులను వీలైనంత శుభ్రం చేసి, చికిత్స అందిస్తారు.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువు దీరిన శ్రీసత్యదేవుడు

● గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రబాతం, ఆరాధన, బాలబోగము.

● ఉదయం 7 గంటల నుంచి ధర్మ దర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు

● మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.

● గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.

● ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.

● సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.

● రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

● శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహారతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగ వాయిస్

3ఆర్‌ఎస్ విధానం అమలుతో విద్యార్థులకు ఇక్కట్లు

- టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పోగుల భూమయ్య



శ్రీరాంపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సామర్థ్యం, అవగాహన పెంపుదలకై చేపట్టిన 3ఆర్‌ఎస్(రీడింగ్, రైటింగ్, రివిజనింగ్)వల్ల విద్యార్థులకు సిలబస్ కుంటుపడుతుంది. ఈ కార్యక్రమం మంచిదే అయినప్పటికి విద్యా సంవత్సరం మధ్యలో 60పని దినాల్లో కార్యక్రమం నిర్వహించడం వల్ల ఇంకా అకాడమిక్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు గందరగోళంలో ఉన్నారు. డిజిటల్ తరగతులకు ఇబ్బంది కలుగుతుంది. 6-9తరగతుల విద్యార్థుల సిలబస్ వెనుకబడుతుంది. దీనివల్ల సమ్మేటివ్ అసెస్‌మెంట్1పై తీవ్ర ప్రభావం పడుతుంది. 1నుంచి 5వ తరగతులు కలిగిన పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుంది. అప్పుడు ఉన్నత పాఠశాలల్లో ఈ అవసరం ఉండదు.

ఆపన్నహస్తం అందించండి..

- పోరాట యోధుని దయనీయ స్థితి
- రెండు కిడ్నీలు చెడిపోయి.. చేతిలో చిల్లిగవ్వలేని దుస్థితి

మంచిర్యాల రూరల్: ఆ పోరాట యోధునికి కష్టం వచ్చింది. చికిత్స కోసం డబ్బులు లేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పలు ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేసిన ఆయనకు నేడు చికిత్సకు డబ్బులు లేక, అదుకునేవారు లేకపోవడంతో తన కష్టాన్ని ఎవరికి చెప్పుకోలేక పోతున్నాడు.

హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామానికి చెందిన కలమడుగు సత్తయ్య జిల్లాలో అందరికి తెలిసిన ఉద్యమకారుడు. గడిచిన దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యమంలో, యువజన జేఏసీలో, సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని, సిబ్బంది కొరతపై నిరాహార దీక్ష, కొత్తూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి న్యాయం చేయాలని ధర్నా, దీక్ష తదితర పోరాటాలు, ఉద్యమాలు చేశారు. జేఏసీతో కలిసి ఉద్యమాలు చేశారు. వృద్ధుల, వికలాంగులకు పెన్షన్‌లు ఇవ్వాలని, పెన్షన్‌లను పెంచాలని ఉద్యమాలు చేశారు. పలు ఉద్యమాల్లో పాల్గొని కేసులనుసైతం ఎదుర్కొన్నారు. ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ఉద్యమాలు చేశాడు. ప్రస్తుతం కలమడుగు సత్తయ్య పరిస్థితి కడుదీనంగా తయారైంది. రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యచికిత్స కోసం డబ్బులులేక దీనస్థితిలో ఉన్నాడు. తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, దాతలను వేడుకొంటున్నాడు. చేతులెత్తి నమస్కరిస్తూ ఏదైనా సహాయం చేయాలని కోరుతున్నాడు.

దీనావస్థలో సత్తయ్య కుటుంబం..

ఉద్యమకారుడు, పోరాట యోధుడు కలమడుగు సత్తయ్య కుటుంబం దీనావస్థలో కొట్టుమిట్టాడుతుంది. సత్తయ్యకు భార్య సుజాత, కుమారుడు హర్షవర్ధన్, కుమార్తెలు అరుంధతి, రమ్యశ్రీ ఉన్నారు. వీరందరు 12 ఏళ్లలోపు వారే. వీరిని చదివించేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉంది. కుటుంబ పోషణభారంగా మారింది. రెండు కిడ్నీలు చెడిపోవడంతో ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉన్నాడు.

అడపాదడపా డయాలసిస్ చేయించుకుంటూ ప్రాణాన్ని నిలబెట్టుకుంటున్నాడు. దాతల కోసం ఎదురు చూస్తున్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శిగా కూడా


కలమడుగు సత్తయ్య

పని చేశాడు. నాయకులు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు. జిల్లా కలెక్టర్ స్పందించి తన భార్యకు ఔట్ సోర్సింగ్‌లో ఏదైనా ఉద్యోగం కల్పిస్తే పిల్లల భవిష్యత్ బాగుంటుందని వేడుకుంటున్నాడు. సహాయం చేయదలిచిన వారు ఇండియన్ బ్యాంక్, మంచిర్యాల బ్రాంచి, ఎకౌంట్ నంబర్ 6077620182లో, సహాయం అందించాలని కోరాడు. సత్తయ్య సెల్ నంబర్ 8897128359 అని తెలియజేశాడు.

కౌన్సెలింగ్ పేరిట వివాహితను వేధించిన సీఐ

- హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన బాధితురాలు
- సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్: బాధితురాలు
- ఆరోపణలు బాధాకరం: సీఐ రమేష్‌బాబు

కాగజ్‌నగర్ రూరల్: భర్త కాపురానికి తీసుకెళ్లటం లేదని తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన వివాహితను ఫోన్ ద్వారా వెకిలి చేష్టలు చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలంటూ హెచ్‌ఆర్సీని ఆశ్రయించింది ఓ మహిళ. వివరాల్లోకి వెళ్లితే కాగజ్‌నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన స్వప్నకు రెబ్బెన మండలం గోలేటికి చెందిన లింగం బాపు అనే వ్యక్తితో వివాహం అయింది. కొన్ని రోజులపాటు సజావుగా సాగిన వీరి కాపురం. అనంతరం గొడవలకు దారి తీయటంతో న్యాయం చేయాలంటూ స్వప్న ఈసుగాం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అనంతరం తనకు న్యాయం జరుగక పోవటంతో జిల్లా ఎస్పీని కలిసి తన భర్తతో కాపురం సజావుగా అయ్యేలా న్యాయం చేయాలని ఎస్పీని కోరగా కాగజ్‌నగర్ డీఎస్పీకి జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసి కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయం చేయాలని సూచించారని బాధితురాలు తెలిపింది. ఈ క్రమంలో రూరల్ పరిధికి చెందిన సీఐ రమేష్ బాబు కౌన్సెలింగ్ పేరుతో తన సెల్ నంబర్లు తీసుకొని ఇష్టంవచ్చిన విధంగా మాట్లాడేవారని సదరు మహిళ ఫోన్ ద్వారా 'ఆంధ్రజ్యోతి'కి తెలిపింది. పోలీసులకు తమకు న్యాయం చేయటం లేదంటూ హైదరాబాద్‌లోని మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించగా పూర్తి వివరాలను వెల్లడించింది.

సీఐపై చర్యలు తీసుకునే వరకు పోరాటం

- స్వప్న, బాధితురాలు

తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేయాల్సిన పోలీసులే తనపై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడారు. కాగజ్‌నగర్ రూరల్ సీఐ రమేష్ బాబు తనకు కౌన్సెలింగ్ పేరుతో తరుచూ ఫోన్లు చేసి తన కార్యాలయానికి పిలిపించుకొనేవాడు. తీరా కార్యాలయానికి వెళ్లిన తర్వాత ఎలాంటి కౌన్సెలింగ్ నిర్వహించకుండా తిప్పుకున్నాడు. ఆదివారం, సోమవారం అనే తేడా లేకుండా అర్ధరాత్రి కూడా ఫోన్లు చేసి అసభ్యకరంగా మాట్లాడాడు. ఇంట్లోవాళ్లకు, బయట వాళ్లకు చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడినందు వల్లే హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించాను. సదరు సీఐపై చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తాను.

ఆరోపణలు దురదృష్టకరం..

-సీఐ రమేష్ బాబు, కాగజ్‌నగర్ రూరల్

తాను విధి నిర్వహణలో భాగంగానే బాధితులకు న్యాయం జరిగేలా ఫోన్లో సంప్రదించాను. తనపై స్వప్న అనే మహిళ ఆరోపణలు చేయటం దురదృష్టకరం. ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం ప్రతి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించటం జరుగుతుంది. ఈవిషయంలోనే వారిరువురికి కూడా ఫోన్లు చేసి పిలిపించాను. నేను ఎలాంటి అసభ్యకర పదజాలాన్ని వాడలేదు. రెండేళ్ల పాటు కాగజ్‌నగర్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ ఎంతోమందికి కౌన్సెలింగ్ ద్వారా న్యాయం చేశాను. ప్రస్తుతం స్వప్న అనే మహిళ ద్వారా వచ్చిన అభాండాలు బాధ కలిగిస్తున్నాయి.

నాలుగు కిలోల గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్ట్

మంచిర్యాల క్రైం: మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో గంజాయిని తరలిస్తున్న నాలుగు కేజీల గంజాయితోపాటు మహబూబాబాద్ జిల్లా వెన్నూర్ గ్రామానికి చెందిన నూనావత్ లాల్‌ను అరెస్ట్ చేసినట్లు రైల్వే సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మహబూబాబాద్‌లో బూక్యా లింగ వద్ద కొనుగోలు చేసి మంచిర్యాలలోని సువర్ణకు అమ్మేందుకు తీసుకెళుతున్నాడని సీఐ తెలిపారు. జీటీ ఎక్స్‌ప్రెస్‌లో బానవత్‌లాల్ అనుమానాస్పదంగా కనిపించడంతో రైల్వే పోలీసులు విచారించగా అతని వద్ద నాలుగు కిలోల గంజాయి లభించింది. బానవత్‌లాల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే బూక్యా లింగ, మామిడి సువర్ణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జితెందర్‌రెడ్డి, సిబ్బంది ఎస్‌కే ఉస్మాన్, బీ శ్రీనివాస్, సీహెచ్ అశోక్, కార్తీక్, ఎస్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్య

దండేపల్లి: దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామానికి చెందిన ఒడ్డె రాజన్న(80) అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది బుధవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తోట సంజీవ్ తెలిపారు. రాజన్న రెండో కుమారుడు మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి రాజన్న కొడుకు మృతి జీర్ణించుకోలేక మనస్థాపం చెందాడు. దీనికి తోడు అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఇంట్లో ఎవరులేని సమయంలో రాజన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడు. కొద్దిసేపటి తరువాత గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో రాజన్న మృతి చెందాడు. రాజన్న భార్య లచ్చవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య


జాదవ్ గోవింద్ మృతదేహం

కెరమెరి: మండలంలోని పెద్దకరంజివాడ గ్రామానికి చెందిన జాదవ్ గోవింద్(24) మంగళవారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గోవింద్ కొంత కాలంగా అతిగా మద్యం తాగుతూ తిరుగుతుండే వాడని, మంగళవారం తాగినమైకంలో పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. గోవింద్ తల్లి జబ్లిబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

విద్యుదాఘాతంతో సింగరేణి కార్మికుడి మృతి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఝాన్సీనగర్‌కు చెందిన గద్దల వేమయ్య(56)అనే సింగరేణి కోల్‌కట్టర్ కార్మికుడు మంగళవారం సాయంత్రం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం వేమయ్య ఇంట్లో స్నానంచేసి బట్టలు ఆరేసేందుకు ఇంటి ముందు ఉన్న ఇనుప దండెంపై బట్టలు ఆరవేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్‌షాక్ వచ్చింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు వెంకటేష్ బుధవారం శ్రీరాంపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శ్రీరాంపూర్ ఎస్సై రవిప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొడుకును చంపిన కేసులో తండ్రి అరెస్ట్

కాసిపేట: గడిచిన నెలలో స్టేషన్ పెద్దపల్లికి చెందిన మార్త ప్రశాంత్ (24)ను అతని తండ్రి గట్టయ్య హత్య చేసిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాసిపేట ఎస్సై సతీష్ తెలిపారు. తాగుడుకు బానిసైన కొడుకు ప్రశాంత్ చేస్తున్న చేష్టలను తట్టుకోలేక తండ్రి బండరాయితో చంపాడు. ఈమేరకు బుధవారం గట్టయ్యను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ముగ్గురికి తీవ్రమైన గాయాలు

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని బురదగూడ సమీపంలో బుధవారం రాత్రి ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రమైన గాయాలయ్యాయి. కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై రాజేష్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ నుంచి ఆసిఫాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుతున్న ఫారూక్, మంచిర్యాల నుంచి కాగజ్‌నగర్‌కు వస్తున్న శ్రీనివాస్, లావణ్య దంపతులు మరో ద్విచక్ర వాహనంపై వస్తూ ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రమైన గాయాలైనట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకోగా క్షతగాత్రులను అటు వైపుగా వస్తున్న ప్రయాణికుల సహకారంతో ఆసుపత్రికి తరలించామన్నారు. ప్రస్తుతం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా అటువైపు వస్తున్న పలువురు వాహనదారులు, ఇతరులు సంఘటన స్థలం నుంచి 108 అంబులెన్స్ కోసం ఫోన్ చేయగా గంటపాటు కూడా సంఘటన స్థలానికి చేరుకోక పోవడంతో ఆగ్రహానికిలోనయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై రాజేష్ ఇతర వాహనాల డ్రైవర్లకు తెలియజేసి క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చారు.

గిరిజన బాలికల వసతి గృహంలో పారిశుధ్య లోపం

● పొంచి ఉన్న రోగాల ముప్పు

సిర్పూర్(టి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం ఆవరణలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వసతి గృహంలో మురుగు నీరు బయటి వెళ్లకుండా ఉండడంతో దుర్వాసనతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. సంబందిత శాఖ అదికారులు దీనిపై దృష్టి సారించి పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇదే వసతి గృహానికి చెందిన ఆరుగురు విద్యార్థినులు మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో సిర్పూర్(టి) సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం డీటీడీవో కృష్ణానాయక్ వసతి గృహాన్ని తనిఖీ చేసి పలువురు అధికారులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.



పూడికతో నిండి ఉన్న మురుగు కాలువ, వసతి గృహం సమీపంలో పందుల స్వైర విహారం

దివ్యాంగుడికి ట్రైసైకిల్ పంపిణీ



దివ్యాంగుడికి ట్రై సైకిల్‌ను పంపిణీ చేస్తున్న సీఐ, ఎస్సై

సిర్పూర్(టి): పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం సిర్పూర్(టి) పోలీసుస్టేషన్‌లో కౌటాల సీఐ అచ్చేశ్వర్‌రావు, ఎస్సై ప్రవీణ్‌కుమార్ సిర్పూర్(టి) మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన గిరిజన దివ్యాంగుడు సోనేరావుకు ట్రై సైకిల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందిన వారికి పోలీసుల ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై పురుషోత్తం, ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, పీడీ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

బెజ్జూరు : పెంచికలపేట మండల కేంద్రంలో ఆదివాసీలకు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బుధవారం పెంచికలపేట తహసీల్దార్ రియాజ్ అలీకి మండల ఆదివాసీల సంఘం అధ్యక్షుడు లస్మయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఆదివాసీల కొరకు భవనాలను మంజూరు చేస్తుండడంతో తమకు కూడా పెంచికలపేటలో భవనం కోసం స్థలంను కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆత్రం అశోక్, టీఆర్ఎస్ నాయకులు తిరుపతి, ఎన్.శ్రీనివాస్, రాజం తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సర్వ సభ్య సమావేశం వాయిదా

కౌటాల : కౌటాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు సూపరింటెండెంట్ రాజేశ్వర్ తెలిపారు. గతంలో కూడా కోరం లేక సమావేశం వాయిదా పడగా రెండో సారి కూడా వాయిదా పడింది. సమావేశం ప్రారంభమైన సమయానికి ఎంపీటీసీలు ఎవరు రాక పోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సూపరింటెండెంట్ తెలపగా అధికారులు కూడా సమావేశానికి హాజరు కాక పోవడం గమనార్హం,

ఆదివాసీ సంఘం పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

బెజ్జూరు : బెజ్జూరు మండల కేంద్రంలో బుధవారం కోయ గోండ్వాన ఆదివాసీ సంఘం నాయకులు సోయం చిన్నయ్య ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'భూమి కోసం తుడుందెబ్బ మోగిద్దాం' అనే కార్యక్రమాన్ని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అయిన 9వ తేదీన కాగజ్‌నగర్‌లో సభ, ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు జేఏసీ కన్వీనర్ కోదండరాం హాజరవుతున్నారని అన్నారు. ఏళ్లుగా ఆదివాసీలు సాగు చేస్తున్న అటవీ భూములు పట్టాలు ఇచ్చి, 1/70 చట్టాన్ని అమలు పర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి, ఆదివాసీ సంఘం నాయకులు శంకర్, రాజారాం, సకారాం, రామయ్య, బానయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

దహెగాం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం దహెగాం మండలంలోని బీబ్రా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ జయందర్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో నష్ట పోతున్నారని ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అ మలు చేయాలని అన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్, నగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల మహాసభను విజయవంతం చేయాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ నాయకులు

చింతలమానెపల్లి : ఆర్ఎంపీ, పీఎంపీల మహాసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెహరాజ్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం కుమరం భీం, మంచిర్యాల జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీల మహాసభ మంచిర్యాలలో శ్రీనివాస గార్డెన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో మహాసభలో కృతజ్ఞతలు తెలపనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జోగు రామన్న, ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, కోనప్పలతో పాటు ఆర్ఎంపీ, పీఎంపీల రాష్ట్ర సంఘం నాయకులు హాజరవుతారని మండలాల్లో వివిధ గ్రామాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జాడి దిలీప్‌కుమార్, మండలాల అధ్యక్షులు ఇబ్రహీం, దుర్గం శంకర్, ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం నాయకులు హరికృష్ణ, కేదారి, శివప్రసాద్, శేఖర్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

'తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం'

కాగజ్‌నగర్ టౌన్: తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని వైద్యురాలు విద్యావతి అన్నారు. బుధవారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌లో అంగన్వాడీలు, ఏఎన్ఎంలకు ఏర్పాటు చేసిన తల్లి పాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. తల్లి పాల వల్ల బిడ్డకు ఎలాంటి రోగాలు రాకుండా శరీరంలో రోగనిరోధక శక్తి పెంచుతుందన్నారు. తద్వారా బిడ్డ ఎదుగ దల కూడా సక్రమంగా ఉంటుందన్నారు. ఈ విషయంలో అందరి కి అవగాహన పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సదస్సులు పెడుతున్నట్టు వివరించారు. ప్రతీ ఒక్క తల్లి పిల్లలకు క్రమం తప్పకుండా పాలివ్వాలన్నారు. ఈ సమావేశంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రాజేశ్వర్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, పద్మ, రిక్వాప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గదుల నిర్మాణానికి భూమిపూజ

కౌటాల : మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయ ప్రాంగణంలో గదుల నిర్మాణానికి బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కళ్యాణి, కనకయ్య దంపతులతో పాటు కమిటీ సభ్యులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్వ కనకయ్య మాట్లాడుతూ కంకాలమ్మ ఆలయానికి రోజు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతుందని భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గుట్టపై కేవలం ఆలయం మాత్రమే ఉండడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో ఆలయ కమిటీ గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి రాములు, సత్యనారాయణ గౌడ్, చంద్రమౌళి, దాసరి నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చంద్రపల్లిలో గ్రామసభ

దహెగాం : మండలంలోని చంద్రపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. దళిత బస్తీ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ గ్రామసభ నిర్వహించినట్లు ఆర్ఐ చిన్ను తెలిపారు. గ్రామంలో దళిత బస్తీ పథకం కింద భూములు పంపిణీ చేసేందుకు ఎనిమిది మంది లబ్ధిదారులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. 70 సర్వే నెంబర్‌లో 40 ఎకరాల భూమిని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాగానే లబ్ధిదారులకు భూములు పంపిణీ చేస్తామన్నారు. గ్రామసభలో సర్పంచ్ సం గర్సు బాలకిషన్‌రావు, వీఆర్వో సంతోష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కౌన్సిలర్ శివ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికారం లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ సెంటర్లపై ఉందన్నారు. క్రమం తప్పకుండా విధుల్లో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

షిర్డీకి ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ డిపో నుంచి షిర్డి పుణ్యక్షేత్రానికి బస్సును బుధవారం ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు, భక్తుల సౌకర్యార్థం ఆసిఫాబాద్ పట్టణం నుంచి షిర్డికి బస్సు సౌకర్యం కల్పించామని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ డిపో నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు షిర్డికి బస్సు బయలుదేరుతుందని, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు షిర్డికి చేరుకుంటుందన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు షిర్డి నుంచి బస్సు ఆసిఫాబాద్‌కు బయలుదేరుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల, నిర్మల్, నాందేడ్, ఔరంగాబాద్ మీదుగా షిర్డికి వెళ్తుందని 770 కిలో మీటర్ల దూరంలో ఉన్న షిర్డి పుణ్యక్షేత్రానికి ఒక్కరికి రూ.1072 టికెట్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తారాబాయి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గందం శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ అలీబీన్ అహ్మద్, ఎంపీటీసీ లక్ష్మి, సుగుణాకర్, నారాయణ, టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, అజయ్, శంకరమ్మ, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



షిర్డీకి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

● మెరుగైన వైద్య సేవలు అందించాలి..

వైద్యులు స్థానికంగా ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఇక నుంచి స్థానికంగా ఉండి ప్రజలకు సేవలందించాలన్నారు. త్వరలోనే ఆసుపత్రి నూతన భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వైద్యులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అత్యవసర కేసులు ఉంటే అంబులెన్స్‌ను వాడుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్టులను నియమించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నామని ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను ఆసిఫాబాద్‌లో ఏర్పాటు చేసే విధంగా దృష్టి సారించాలని వైద్యాధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా సీఎం దృష్టికి తీసుకు వెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ సుబ్బారాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యాసాగర్, ఎంపీపీ తారాబాయి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గందం శ్రీనివాస్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

● సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును బాధితులకు బుధవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పంపిణీ చేశారు. మండలంలోని రహపల్లి గ్రామానికి చెందిన రోజ అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స నిర్వహించుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు రూ.8,400ల చెక్కు మంజూరు కావడంతో ఆమె భర్తకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపీటీసీ రవీందర్, సర్పంచ్ కిష్టయ్య, ఇందులాల్ తదితరులు పాల్గొన్నారు.

5న ఫుట్‌బాల్స్ పంపిణీ కార్యక్రమం

ఆసిఫాబాద్: శనివారం ఫుట్‌బాల్స్ పంపిణీ చేస్తామని డీఈవో రఫీక్ అన్నారు. జిల్లాలోని అన్ని యజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మిషన్-11 స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఫుట్‌బాల్స్ పంపిణీ కార్యక్రమానికి తమ తమ పీఈటీ, పీడీ లేదా ఉపాధ్యాయులను విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని డీఈఓ రఫీక్, జిల్లా పాఠశాలల క్రీడల కార్యదర్శి మిట్టపెల్లి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

వాంకిడి: యోగా చేయడంవల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని యోగా నిర్వహకుడు డొడ్డాజీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బంబార గిరిజన ఆశ్రమ పాఠశాలలో పతాంజళి యోగా పీఠ్ ఆధ్వర్యంలో ఆయన యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు యోగా ఆసనాలు వాటివల్ల కల్గి లాభాలపై వివరించారు. పాఠశాలలో ఐదు రోజుల పాటు యోగా తరగతులు నిర్వహిస్తామని ప్రతీ ఒక విద్యార్థి యోగా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగా చేయడంవల్ల విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి పెరిగి ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతం

ఆసిఫాబాద్: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

ఆసిఫాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన విజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమానికి ఉపాధ్యాయులందరు నల్లబ్యాడ్జీలు ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకుడు చైతన్య కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి సేవలు చేసి పదవీ విరమణ అనంతరం శేషజీవితంపై ఎలాంటి భరోసా లేకుండా పోతుందన్నారు. సీపీఎస్ విధానంను రద్దు పరిచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడం రాష్ట్ర పరిధిలోనే ఉన్నందున ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఒక్కరోజు సామూహిక సెలువులు పెడుతూ జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కమలాకర్‌రెడ్డి, టీఎస్‌టీయూఎఫ్ నాయకులు హేమంత్ సిండె, ఉపాధ్యాయులు జలపత్, రాహుల్, కిరణ్, భానేష్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లో ట్రై సైకిళ్ల పంపిణీ

పాల్గొన్న జడ్పీటీసీ ఆశ్రాఖానం, ఎంపీడీవో దత్తారావు

జైనూర్: స్థానిక మండల పరిషత్ పరిధిలో బుధవారం మండలంలోని 12 గ్రామపంచాయతీలకు జడ్పీటీసీ ఆశ్రాఖానం, ఎంపీడీఓ దత్తారావు తదితరులు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి జడ్పీటీసీ ఆశ్ర అయ్యూబ్‌ఖాన్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం జైనూర్ మండలానికి 31 ట్రై సైకిళ్లు పంపిణీ చేసిందన్నారు. ఇందులో భాగంగా అడ్డెసర గ్రామపంచాయతీలో ఒకటి, జైనూర్‌కు ఏడు, ఆశపెల్లిలో రెండు, దబోలిలో మూడు, గూడమామడలో మూడు, జంగాంకు రెండు, జామ్నిలో రెండు, జెండాగూడలో ఒకటి, మార్లవాయిలో మూడు, పాట్నాపూర్‌లో రెండు, రాశిమెట్టలో రెండు, ఊసెగాంలో మూడు చొప్పున ఈ ట్రై సైకిళ్లు అందజేశారు. మారు మూల గ్రామాల్లో చెత్త చేదారం తొలగించేందుకు ప్రభుత్వం ట్రై సైకిళ్లను పంపిణీ చేసిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ, గ్రామ కార్యదర్శులు మధుకర్, సత్యనారాయణ, ఉదయ్‌రాంప్రసాద్, సర్పంచ్‌లు అనసూర్యదేవ్‌రావు, మడావి భీంరావు, లక్ష్మణ్, రుక్మాబాయి, జనాబాయి, రాధాబాయి, అన్నపూర్ణ, పెందూర్ అర్జున్, గోవింద్‌రావు పాల్గొన్నారు.



ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ ఆశ్రాఖానం, ఎంపీడీవో దత్తారం

రైతుల రుణాలను రెన్యూవల్ చేయాలి

లింగాపూర్: రైతుల రుణాలను రెన్యూవల్ చేయాలని రైతు సంఘం మండలాధ్యక్షుడు రాథోడ్ జయవంత్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని రైతులు రుణాలను ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసినా కూడా ఈ సంవత్సరం రైతులకు పంట రుణాలను రెన్యూవల్ చేయక పోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమావేశంలో మండల రైతులు హీరామన్, లింబ, మంగు, రాము పాల్గొన్నారు.

ఒకటి కంటే ఎక్కువ జాబ్ కార్డులు ఉంటే తొలగించాలి

కెరమెరి : ఒకటి కంటే ఎక్కువ జాబ్ కార్డులు ఉంటే వాటిని తొలగించాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో నగేష్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈజీఎస్ కూలీలకు ఒకటి కంటే ఎక్కువ జాబ్ కార్డులు ఉంటే ఒక్క కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాలని, మిగితా వాటిని తొలగించాలన్నారు. ఈజీఎస్ పేమెంట్లు త్వరలో బ్యాంకు అకౌంట్లలో జమ చేస్తామని, ప్రతి ఒక్క కూలి బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటాలని, రైతుల పొలాల గట్లపై టేకు మొక్కలు నాటేందుకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఏలు రమేష్, శ్రీను, హీరాలాల్, అంబాజీ, ప్రతిభ, రవీందర్, ఎఫ్ఏలు సెండె చంద్రు, దాము, సోమయ్య, అడ సోము, జ్యోతిరాం తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు

తిర్యాణి : విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని తిర్యాణి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని స్థానిక చెలిమెల బాలికల, గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారు మూల గిరిజన ప్రాంతంలో ఉండే తల్లిదండ్రులందరు తమ పిల్లలను చదివించాలని ఇందు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యతోనే అభివృద్ధి ముడి పడి ఉందని విద్య ద్వారానే ఎంతో మంది ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. అలాగే విద్యార్థులందరు డ్రాప్ అవుట్ లేకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పర్చి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి : ఎస్సై రామారావు

సిర్పూర్(యు): చదువుతోనే అభివృద్ధి ముడిపడి ఉందని ఎస్సై రామారావు అన్నారు. బుధవారం మండలంలోని పంగడి గ్రామ పంచాయితీ పరిధిలో గల మారుముల ఆదివాసి గ్రామమైన బాండేయోర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. మారుముల గ్రామమైనప్పటికి ఇక్కడి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకూండా పాఠశాలకు పంపిస్తున్నందుకు గ్రామ పటేల్ ఆత్రం సోనేరావుతో పాటు గ్రామస్తులను అభినందించారు. అనంతరం గ్రామ యువకులకు వాలీబాల్ కీట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఆధ్యక్షుడు,టిఆర్ఎస్ నాయకుడు ఆత్రం భగవంత్‌రావు, సర్పంచ్ అర్క నాగోరావు, కాంగ్రెస్ నాయకుడు ఆత్రం మొగిలయ్య, కాంబ్లె కేశవ్, గ్రామస్తులు కుమ్ర భీంరావు, పట్టేల్ ఆత్రం సోనేరావు, మెస్రం లింబారావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలపై అవగాహన కల్పించాలి

జైనూర్: తల్లిపాల ఆవశ్యకతపై తల్లులకు అవగాహన కల్పించాలని సీడీపీఓ ప్రభావతి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు బాలింతలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రతి రోజు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆశ్రఅయ్యూబ్‌ఖాన్, ఎస్పీహెచ్‌ఓ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్‌లు లక్ష్మికుమారి, లక్ష్మి, అనారథి, సూపర్‌వైజర్లు పెంటుబాయి, లైలా, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి ముర్రుపాలు ఎంతో శ్రేయస్కారమని సీడీపీఓ రిబ్కా పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రుపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని పసిపిల్లలకు వచ్చే వ్యాధులను నిరోధించేందుకు ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వేజర్‌లు సృ జన, సరోజ, రాజశ్రీ, ఏఎన్ఎం రుక్మిణి పాల్గొన్నారు.

శిథిలావస్థలో అంగన్‌వాడీ భవనం

● పట్టించుకోని అధికారులు



శిథిలావస్థకు చేరిన గోయగాం అంగన్‌వాడీ కేంద్రం

కెరమెరి: మండలంలోని గోయగాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1 భవనం శిథిలావస్థకు చేరడంతో కేంద్రంలోని పంపిణీ చేసే వస్తు సామాగ్రి వర్షానికి తడిసి చెడిపోతున్నాయి. 30ఏళ్ల క్రితం నిర్మించిన భవనాన్ని మరమ్మతులు చేయకపోవడంతో పైకప్పు గూనపెంకులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని పగిలిపోయాయి. దీంతో చిన్నపాటి వర్షం కురిసిన కురుస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు 20మంది పిల్లలు చదువుకుంటున్నారు. వీరికి ఐసీడీఎస్ నుంచి కోడిగుడ్లు, బాలింతలకు బియ్యం, పప్పు దినుసులు సరఫరా అవుతుండగా కేంద్రంలో ఉంచడానికి ఇబ్బందిగా మారిందని అంగన్‌వాడీ కార్యకర్త వాపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రానికి మరమ్మతులు జరిపించాలని కోరుతున్నారు.

హరితహరంలో భాగస్వాములు కావాలి

● ఆర్డీవో రమేశ్‌బాబు

కాగజ్‌గనర్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహరంలో అంతా భాగస్వాములు కావాలని ఆర్డీవో రమేష్‌బాబు అన్నారు. బుధవారం పట్టణంలో పలు చోట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత హరంలో నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వల్ల రాబోయే తరాల వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ చక్రపాణి, తహసిల్దార్ రాంమోహన్ రావు, ఎంపీడీఓ కుటుంబ రావు, ఆర్ఐ రాంలాల్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



దర్గా వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని డౌన్ ఏరియాలో సయ్యద్ తాలీబ్ అలీషా బాబా దర్గా వద్ద బుధవారం భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు దర్గా వద్ద మొక్కలు తీర్చుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన భక్తులు కాలినడక తరలివచ్చారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బాబా సమాధిపై గందం చెక్క, పూలచాదర్ సమర్పించారు. అలాగే దర్గా వద్ద ఉర్సు సందర్భంగా స్వీట్స్, పూల దుకాణాలు వెలిశాయి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం వరకు సాంస్కృతిక కవ్వాలి కార్యక్రమం ప్రారంభం కానున్నది.

కేసీఆర్ కిట్‌తో ప్రసవాలకు ఊపు

● ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగిన ప్రసవాల సంఖ్య



బెజ్జూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బెజ్జూరు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కేసీఆర్ కిట్ మాతృమూర్తులకు సౌలభ్యంగా ఉన్నాయి. సర్కారు దవాఖానాలో ప్రసవం అంటే భయపడే ప్రజలు ఇప్పుడిప్పుడే వాటిని విశ్వనిస్తూ ఆసుపత్రుల్లో కాన్పులకు సిద్ధమవుతున్నారు. నెలనెల ప్రసవాలసంఖ్య పెరుగుతుండటమే ఇందుకు నిదర్శనం. జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో గతంలో కంటే ప్రసవాలసంఖ్య పెరిగాయని వైద్యులు, సిబ్బంది చెబుతున్నారు.

జిల్లాలో 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్నిచోట్ల గర్భిణీ నమోదు గతంలో కంటే పెరుగుతున్నట్లు ఆరోగ్య కార్యర్తలు చెబుతున్నారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆరోగ్య శాఖ కార్యకర్తలు ప్రణాళిక ప్రకారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో వసతులు మెరుగుపడ్డాయని, కిట్‌తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అమ్మఒడి కార్యక్రమాలు అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న పోషకాహారం వంటి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన కేసీఆర్ కిట్ మరింత ఆకర్షిస్తోంది.

గర్భిణీగా నమోదైన 5వ నెల నుంచే వీరికి అమ్మఒడి పథకం ద్వారా వారి వ్యక్తిగత ఖాతాల్లో రూ.4 వేలు జమకానున్నాయి. తిరిగి 7వ నెలలో మరో మూడు వేలు, ప్రసవం అనంతరం ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ.12 అందిస్తున్నారు. నిజానికి ప్రభుత్వ ఆసుపత్రులు భరోసా కల్పించని సమయంలో ప్రసవానికి ప్రైవేటు ఆసుపత్రుల్లో కనీసంగా రూ.15 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వచ్చేదని వీటికి అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఉండేవి. ఆ పరిస్థితిని అధిగమించి నగదు తమకు అందడమే కాకుండా ఆసుపత్రుల్లో వైద్య సహాయం మెరుగైందని పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆసుపత్రుల్లో నమోదు ఇలా..

జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యులర్ వైద్యులు లేకున్నప్పటికీ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మారుమూల మండలమైన బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యులు లేకున్నప్పటికీ ఇక్కడ పని చేస్తున్న సిబ్బందే ప్రసవాలు చేస్తున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న కేసీఆర్ కిట్ పథకం ప్రారంభించిన ఈ రెండు నెలల్లో జిల్లాలో 416 మంది ప్రసవాలు జరుగగా 401 మందికి కేసీఆర్ కిట్‌ను అందజేశారు.

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదైన ప్రసవాలు

పీహెచ్‌సీలు	జూన్	జులై	అందజేసిన కిట్‌లు
ఆసిఫాబాద్	21	11	31
సిర్పూర్(టి)	10	13	23
అడ	10	0	0
కెరమెరి	17	18	31
రెబ్బెన	14	5	19
వాంకిడి	21	22	43
జైనూర్	11	37	47
లింగాపూర్	0	1	01
సిర్పూర్(యు)	14	13	26
తిర్యాణి	8	4	11
గిన్నెధరి	5	4	9
రోంపల్లి	1	2	3
లోనవెల్లి	0	0	0
కౌటాల	25	25	46
బాబాసాగర్	0	0	0
బెజ్జూరు	19	30	47
పెంచికలపేట	0	0	0
దహెగాం	9	4	13
ఈసుగాం	3	1	3
కాగజ్‌నగర్	27	21	47
మొత్తం	205	221	401

వైద్య బిల్లుల కోసం ఉద్యోగుల నిరీక్షణ

● నెలలు గడుస్తున్నా అందని తీరు ● పేరుకుపోతున్న దరఖాస్తులు



ఐసీటీసీ భవనంలో కొనసాగుతున్న మెడికల్ బోర్డు కార్యాలయం

ఆసిఫాబాద్ రూరల్: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం వైద్య బిల్లుల చెల్లింపు పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో ఉద్యోగితో పాటు అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎవరైనా వైద్య చికిత్స పొందితే దానికయ్యే ఖర్చులను ప్రభుత్వం చెల్లిస్తుంది. వివిధ ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఉద్యోగులకు ఇది ఎంతో ప్రయోజనం కలిగించే విషయం. ఉద్యోగులు 50వేల రూపాయలలోపు వైద్య ఖర్చులు పొందాలనుకున్నప్పుడు స్థానికంగా ఉన్న జిల్లా మెడికల్ బోర్డు అధికారులు ఆయా ధృవపత్రాలను పరిశీలించి వీటిని మంజూరుచేయవచ్చు. ఒకవేళ అంతకన్నా ఎక్కువ మొత్తంలో బిల్లులు పొందాల్సి వస్తే రాష్ట్ర స్థాయిలో ధృవపత్రాలు సమర్పించి వారి అనుమతి మేరకు డబ్బులు పొందవచ్చు. అయితే ఉద్యోగి సంబంధిత శాఖ డీడీఓ ఆధ్వర్యంలో జిల్లా మెడికల్ బోర్డుకు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అక్కడ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఉత్తర్వులు వెలువడతాయి. వీటి ఆధారంగా సంబంధిత శాఖ అధికారులు ఉద్యోగికి వైద్య బిల్లులు మంజూరు చేస్తారు.

పెండింగ్‌లో దరఖాస్తులు

ఉమ్మడి ఆదిలాబాద్ ఉన్న సమయంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ బోర్డు ఉండేది. 50వేల రూపాయలలోపు బిల్లులున్న ఉద్యోగులంతా అక్కడే దరఖాస్తు చేసేవారు. నూతన జిల్లాల ఆవిర్భావం నేపథ్యంలో కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఈ బోర్డు కార్యాలయం ఏర్పాటు చేశారు. అయితే పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తులన్నీ పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇప్పటికీ సుమారు 300కు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాస్తవానికి ఒక దరఖాస్తును పూర్తి స్థాయిలో తనిఖీ చేసేందుకు కనీసం వారం రోజుల సమయం అవసరమవుతుంది. ఓ పక్క దరఖాస్తులొస్తున్నాయి. మరో పక్క పెండింగ్ జాబితా పెరిగిపోతూనే ఉంది. ఈ లెక్కన పెండింగ్‌లో ఉన్నవి ఎప్పుడు పరిష్కారమవుతాయోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

జిల్లా మెడికల్ బోర్డు కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నిజానికి ఇక్కడ పీజీ వైద్యుడు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, మరో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్, గణాంక అధికారి, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్ అవసరం కాగ ప్రస్తుతం ఇద్దరు జూనియర్ ఆసిస్టెంట్‌లు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత మూలంగా పనులను వేగవంతంగా, సకాలంలో పూర్తి చేయడం కష్టంగా మారుతోంది.

ఉపాధ్యాయులకు తీవ్రమైన ఇబ్బందులు

-పెండ్యాల సదాశివ్, టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి



మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన దాదాపు 100కు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎప్పటికప్పుడు బిల్లులు త్వరగా పాస్ చేయాలని విన్నవిస్తున్నా ఫలితం ఉండటం లేదు. సిబ్బంది కొరత వల్ల పనులు జరగడం లేదని పేర్కొంటున్నారు.

ఏడాది పూర్తైనా బిల్లులు రావడం లేదు

- సాదుల సంతోష్, ఉపాధ్యాయుడు



ఆరోగ్య అవసరాల నిమిత్తం గతేడాది మెడికల్ రీయంబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఏడాది పూర్తవుతున్నా బిల్లు మంజూరు కాలేదు. దీంతో డబ్బులు కోసం ఎదురు చూస్తూనే ఉన్నాను. నూతనంగా ఏర్పడిన కుమరం భీం జిల్లాలో వందలాది మంది ఎదురు చూస్తున్నారు. ఫలితంగా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య బిల్లుల చెల్లింపు సౌకర్యం ఆశించిన స్థాయిలో ఉపయోగపడడం లేదని వాపోతున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

● ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న


దండేపల్లిలో మాట్లాడుతున్న జాడి రాజన్న

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు కొత్తగా అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విధానంలో ఉద్యోగుల ఖాతాలో జమ అయిన మొత్తం నుంచి పిల్లల చదువులకు, గృహ అవసరాలకు కాని రుణం తీసుకునే సదుపాయం లేదన్నారు. ఒకవేళ సదరు ఉద్యోగి సర్వీస్ మధ్యలో మృతిచెందితే ఆ కుటుంబానికి ఆర్థిక పరమైన ఎటువంటి ప్రయోజనాలు అందే అవకాశం లేదన్నారు. అదేవిధంగా సభ్యులకు పింఛన్లు లేదన్నారు. సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. దీనికి నిరసనగా ఆగస్టు 8,9 తేదీలో జిల్లాలోని అన్ని మండలాల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేయాలన్నారు. అలాగే జిల్లా కేంద్రాలో కలెక్టరేట్ ఎదుట సామూహిక ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు బదిలీ, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దసరా సెలవులో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాన్నారు. డైట్ లెక్చరర్స్ పదోన్నతులకు మార్గం సుగమం అయినందున ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు యంఎడ్, పీజీ చేయుటకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామటెంకి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రాజలింగు పాల్గొన్నారు.

‘గిరిజనులపై అటవీ అధికారుల కక్ష సాధింపు చర్యలు’


అటవీ అధికారులు ధ్వంసం చేసిన పంటను చూపుతున్న గిరిజనులు

నెన్నెల: గిరిజనులపై అటవీ అధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న ఆరోపించారు. నెన్నెల శివారులో సర్వే నంబరు 671, 672లలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో పంటలను అటవీ శాఖ వారు ధ్వంసం చేస్తున్నారని చెప్పారు. పంటలను రైతులతో కలిసి సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాగాల రాజన్న విలేకరులతో మాట్లాడారు. వందల ఎకరాల భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న రాజకీయ నాయకులు, బడా రైతులు సాగు చేసుకునే వారిని ఏమీ అనకుండా పేద గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన ఒంటరి మహిళ బాగాల సునీత చేనులో పత్తి పంటను జీపుతో తొక్కించారన్నాడు. అటవీ అధికారుల వేధింపులు ఆపకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, నాయకులు రెడ్డి బక్కన్న, మేసినేని చంద్రయ్య, జంబి బాపు, గొలిసిట్టి రాజయ్య, మీనుగు వెంయ్య, మల్లయ్య, జె. మల్లక్క, ఎ.భీమక్క, పోసక్క తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

లక్షెట్టిపేట: మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరెడ్డిలు తెలిపారు. 14,16,18,20 సంవత్సరాల లోపు బాలబాలికలు ఈ పోటీలకు అర్హులన్నారు. జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 11 నుండి 13 వరకు గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలిచిన వారు లక్షెట్టిపేట ప్రభుత్వ కళాశాల మైదానంలో జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్వరెడ్డికి జనన ధ్రువీకరణ పత్రాలతో రిపోర్ట్ చేయాలన్నారు.

రేపు ఆర్ఎంపీ, పీఎంపీల మహాసభ

మంచిర్యాల టౌన్: మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఆర్ఎంపీ, పీఎంపీల ప్రథమ మహాసభను శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

‘విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలం’

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కారించడంలో పూర్తిగా విఫలం చెందిందని నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ల దాటిన ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడం లేదన్నారు. సర్కార్ విద్యాను సీఎం కేసీఆర్ ఏమాత్రం పట్టించుకోక ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సహించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల తరగతి గదులు, వసతి గృహాలు శిధిలావస్థకు చేరిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకుంటారన్నారు. దండేపల్లిలో బీసీ వసతి గృహం ఏర్పాటు చేసినప్పటి నుంచి పక్కా భవనం లేక అద్దె భవనంలో ఉంటున్నారు. అందుకూడ సరైన మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి చంద్రశేకర్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ఖాన్, మండల నాయకులు ప్రవీణ్, లక్ష్మణ్, సుమంత్ ఉన్నారు.

‘అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి’


డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

మంచిర్యాల క్రైం: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలను అందించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. డీఆర్ఓకు బుధవారం ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో వలసకు వచ్చి అనేక సంవత్సరాలుగా ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. అలాగే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వని పక్షంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్కుమార్, దేవరాజు, ప్రవీణ్, సుధాకర్, భాగ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

‘లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేయాలి’

మంచిర్యాల క్రైం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లాంగ్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర అంజి అన్నారు.

బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు దుర్గరాజ్, లింగంరవి, క్రాంతికుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'జాతీయ సంఘాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి'

బెల్లంపల్లి టౌన్: జాతీయ కార్మిక సంఘాలపై టీబీజీకెఎస్ తప్పుడు ప్రచారం మానుకోవాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు మల్లయ్య సూచించారు. బుధవారం బెల్లంపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా పని చేసిన టీబీజీకేఎస్ సింగరేణి కార్మికులకు చేసింది ఏమీ లేదని వారసత్వ ఉద్యోగాలు పోగొట్టి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యధర్శి లక్ష్మణ్, ర్గనైజింగ్ కార్యదర్శులు ఎండీ శకీల్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల హక్కుల సాధనలో నిర్లక్ష్యం'



సమావేశంలో మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ: కార్మికుల హక్కుల సాధనలో జాతీయ సంఘాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల చేతిలో వారికి గుణపాఠం చెప్పదని హెచ్చరించారు. 9వ వేజ్‌బోర్డు కాలపరిమితి ముగిసి 13నెలలు గడుస్తున్నా 10వ వేజ్ బోర్డు సాధనపై జాతీయ సంఘాలకు ఇప్పటికీ స్పష్టత కొరవడిందని ఎద్దేవా చేశారు. పెన్షన్‌పై జాతీయ సంఘాలు చెబుతున్న ప్రకారం కార్మికులు మరింత నష్టపోయే ప్రమాదం ఉన్నదన్నారు. సింగరేణిలో బాధ్యతాయుతమైన సంఘంగా టీబీజీకేఎస్ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. సంఘం గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో బ్యాక్‌లాగ్ పోస్టులు 665 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషణ్ జారీ చేయించడం జరిగిందన్నారు. సింగరేణిలో మొదటి దఫా రాత పరీక్ష ద్వారా బదిలీ వర్కర్స్‌ను భర్తీ చేయిస్తున్న ఘనత తమ యూనియన్‌దేనన్నారు. విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాష్, రావుల సత్యనారాయణ, ధరణి మల్లేశ్వర్‌రావు, బుద్ధార్థి బాపు, మధుబాబు, దామెర గట్టయ్య, హరిప్రసాద్, రాజమౌళి, ప్రభాకర్, ముస్కుల అనిల్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి'

మందమర్రి: కార్మికులందరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. బుధవారం గ్రీన్ పార్కులో విత్తనాల బంతుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి వారు కూడా విత్తనాల బంతులను తయారు చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మొక్కల పెంపకమే లక్ష్యంగా మందమర్రిలోని గ్రీన్ పార్కులో విత్తనాల బంతుల తయారీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. హరితహారం కార్యక్రమంలో సింగరేణి యాజమాన్యం విధిగా మొక్కలు నాటుతూ ముందుకు వెళ్తుందన్నారు. ఇప్పటికే మందమర్రి ఏరియాలో లక్షలాది మొక్కలు నాటామని వాటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్మికులకు కూడా మొక్కల పెంపకంపై అవగాహన కలిగిందని ఆయన తెలిపారు. మనుషులు వెల్లలేని ప్రదేశాలలో కూడా మొక్కలు నాటాలని యోచనతో ఈ సీడ్‌బాల్స్ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. మట్టిలో విత్తనం పెట్టి బంతులు తయారు చేసి విసిరి వేస్తే అక్కడ మొక్కలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేట్ సివిల్ జీఎం రాంబద్రిరాజు, ఎస్‌ఓటు జీఎం వెంకటేశ్వర్లు, కేజు, ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంమూర్తి, డీవైజీఎం పర్సనల్ గోవిందరాజు, పర్యావరణ అధికారి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

'ఆర్‌జీ-2లో 105శాతం బొగ్గు ఉత్పత్తి'


యైటింక్లయిన్‌కాలనీ: ఆర్‌జీ-2 ఏరియాలో జూలై నెలలో105 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్టు ఆర్‌జీ-2 జీఎం విజయబాబు తెలిపారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4.90లక్షల టన్నుల ఉత్పత్తికి గాను 5.13లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. వకీల్‌పల్లిలో 19,600టన్నులకు గాను 18200 టన్నులు, 7ఎల్‌ఈపీలో 20,500టన్నులకు గాను 13,700టన్నులు, ఓసీపీతో 3,18,000 టన్నులకు గాను 2,86,000 టన్నులు, ఫేస్-2లో 1,32,000టన్నులకు గాను 1,95,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్టు విజయబాబు వివరించారు. గత వార్షిక ఉత్పత్తితో పోల్చుకుంటే10శాతం వృద్ధి సాధించామన్నారు. ఇందుకు సహకరించిన అధికారులు, నాయకులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ ఆర్థికసంవత్సరం జూలై వరకు 23,36,000 టన్నులకు 22,41,000 బొగ్గు వెలికి తీసి 96శాతం చేరుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాభావం, సమ్మె, డ్రాగ్‌లైన్ మరమ్మతుల కారణంగా ఓసీపీ3ఓ అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోయామని జీఎం తెలిపారు. విలేకరుల సమావేశంలో డీజీఎం(పర్సనల్) ఎస్ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఎస్ఓ కరుణాకర్, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, డీజీఎం(ఫైనాన్స్), పద్మారావు, డీవైపీఎం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలకు మోక్షమెప్పుడో..?

● ఆచరణకు నోచుకోని హైవపర్ కమిటీ సిఫార్సు ● అమలుకాని కేంద్ర మంత్రుల ఆదేశాలు ● ఇబ్బందులు పడుతున్న కార్మికులు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

సింగరేణిలోని ఆరు జిల్లాలలో గల 11 ఏరియాల కాంట్రాక్టు కార్మికులు కనీస వేతనాలు లభించక ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా రెగ్యులరైజేషన్ కోసం సుమారు 26 వేల మంది ఎదురుచూస్తున్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు ఓపెన్‌కాస్ట్, భూగర్భ గనుల ఉపరితలంపై పనిచేస్తున్నారు. దాదాపు సింగరేణిలో పర్మినెంట్ కార్మికులు చేసే ప్రతీ పనిని వారు చేస్తున్నారు. పనికి సమాన వేతనాలు ఇవ్వాల్సి ఉండగా కనీసం ప్రభుత్వ జీఓ ప్రకారం కూడా వారికి వేతనాలు లభించడం లేదు.



కనీస సౌకర్యాల కొరత ఉంది. కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య సౌకర్యం కూడా లేదు. కొన్ని చోట్లయితే పీఎఫ్ సౌకర్యం కూడా లేదు. విధి నిర్వహణలో మరణిస్తే కనీసం పరిహారం లేదు. ప్రతీసారి తోటి కార్మికులు ఆందోళన చేస్తే తప్ప విధి నిర్వహణలో మరణిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరగడం లేదు. కనీస పరిహారం వారికి అందడం లేదు. సింగరేణి పవర్ ప్లాంట్‌లో ఎక్కువ శాతం కాంట్రాక్ట్ కార్మికులను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్నందున వారి గురించి ప్రశ్నించే వారు లేరు. మందమర్రి, శ్రీరాం పూర్, బెల్లంపల్లి, భూపలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పనిచేస్తున్న వీరంతా ఓపెన్‌కాస్టు గనుల్లో, పవర్ ప్లాంట్‌లో ఎక్కువగా ఉన్నారు. వీరికి బోనస్ ఇవ్వాలని కోల్‌ఇండియాలో ఒప్పందం జరిగినప్పటికీ సింగరేణి యాజమాన్యం పరిశీలించడం లేదు.ఇటీవల కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో మాదిరి సింగరేణిలోనూ హైపవర్ కమిటీ సిఫార్సు ప్రకారం మొదటి కేటగిరి ఇవ్వాల్సి ఉన్నా అమలు కావడం లేదని బొగ్గు శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి బీఎంఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రులు కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ జీతాలు ఇవ్వాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అయినా ఈ విషయంలో యాజమాన్యం స్పందన లేదు. గతంలో కాంట్రాక్ట్ కార్మికులు చాలా రోజుల పాటు సమ్మెలు కూడా చేశారు. అయినా వేతనాలు పెంచలేదు. కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోలేదు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులు మరోసారి ఆందోళనలు చేపట్టేందుకు సమాయత్తమవుతున్నారు.

అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలి

● ఏఐటీయూసీ కార్యదర్శి కిషన్‌రావు



మాట్లాడుతున్న ఏఐటీయూసీ కార్యదర్శి కిషన్‌రావు

శ్రీరాంపూర్: గనులు, డిపార్టుమెంట్లలో వివిధ క్యాటగిరిల్లో యాక్టింగ్ చేస్తున్న అర్హులైన కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని ఏఐటీయూసీ కార్యదర్శి కొట్టె కిషన్‌రావు పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-7 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు రావడం లేదన్నారు. ప్రతి నెల చాలామంది కార్మికులు పదవీ విరమణ పొందుతున్నా వారి స్థానంలో అనేక ఖాళీలు ఏర్పడినప్పటికి యాజమాన్యం ప్రమోషన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. అధికారులు ఖాళీలను గుర్తించి యాక్టింగ్ చేస్తున్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు 190 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు అలాగే క్యాంటిన్లలో తినుబండారాల తయారీలో నాణ్యత ఉండటం లేదన్నారు. వారంలో ఒక రోజు లడ్డు, ఖార కార్మికులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ చాలా రోజులుగా అవి ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి క్యాంటిన్లను ఆధునీకరించి కార్మికులకు నాణ్యమైన తినుబండారాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి నెరువట్ల మల్లేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, మారెపెల్లి సారయ్య, బరిగెల ప్రతాప్, పెద్దన్న, సుదగోని సత్తయ్య, ఓదెలు, ఓరం చిన్నయ్య, శ్రీనివాస్, కుమార్, దుబ్బగౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

లాంగ్‌వాల్ ప్యానెల్‌ను ప్రారంభించిన డైరెక్టర్ (ఆపరేషన్స్)

మంథని(రామగిరి): ఆసియాలోనే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు రెండో దశ పనులను బుధవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతు మొదటి ప్యానెల్‌లో నిల్వలు పూర్తి చేసుకొని రెండో ప్యానెల్ పనుల్లో వేగవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తు రెండో ప్యానెల్‌లో 36 లక్షల టన్నుల నిల్వలను 20 నెలల కాలంలో రోజుకు సుమారు పది టన్నుల లక్ష్యాలతో వెలితీసే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఉత్పత్తి తీసే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయడం పట్ల కార్మికులను, అధికారులను ఈ సందర్భంగా డైరెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా లాంగ్‌వాల్‌లో ట్రయల్ రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఏ జీఎం వీరారెడ్డి, ఏజీఎం టివిరావు, పీవో నాగేశ్వర్ రావు, మేనేజర్ అబ్దుల్, సర్వే అధికారి ఆలీ, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్మికుల సంక్షేమానికి చర్యలు'

మందమర్రి: కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా యాజమాన్యం పలు అభివృద్ధి పనులను చేపడుతూ ముందుకు వెళ్తుందని కార్పొరేట్ జీఎం సివిల్ రాంబద్రిరాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో రూ.13 లక్షలతో ఆధునీకరించిన సింగరేణి సీఈఆర్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల అభివృద్ధికి యాజమాన్యం పెద్ద పీఠ వేస్తుందని పేర్కొన్నారు. కార్మికుల కుటుంబాల శుభాకార్యం నిమిత్తం ఈ క్లబ్‌ను ఆధునీకరించడంతో ఏసీల ఏర్పాటు చేశామన్నారు. శుభాకార్యాల కోసం ప్రత్యేకంగా స్టేజ్, సీలింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్లబ్‌ను కార్మిక కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఈ క్లబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జీఎం రాఘవులు మాట్లాడుతూ గతంలో గుర్తింపుసంఘం విన్నవించిన మేరకు తమపై అధికారులు స్పందించి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ క్లబ్‌ను ఆధునీకరించడం ద్వారా కార్మికులకు పెద్ద మొత్తంలో ఉపయోగపడనుందన్నారు. ఎలాంటి శుభాకార్యాలైనా ఈ క్లబ్‌లో జరుపుకోవచ్చన్నారు. ముందస్తుగా క్లబ్‌ను బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం వెంకటేశ్వర్లు, కేకే ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంమూర్తి, డీవైజీఎం సివిల్ గోవిందరాజు, డీవైజీఎం సివిల్ రాజశేఖర్, గుర్తింపు సంఘం నాయకులు మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, జే రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మందమర్రిలో సీఈఆర్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేట్ జీఎం సివిల్ రాంబద్రిరాజు, జీఎం రాఘవులు

తోడుకునోడ్నికి తోడుకున్నంత..

● ఆగని అక్రమ ఇసుక దందా ● వట్టిపోతున్న వాగులు, వంకలు ● మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీసు అధికారులు

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

కుమరంభీం జిల్లాలో ఇసుక డిపాజిట్‌లే అంతంత మాత్రం. ఉన్న కాస్తంతా ఇసుకను కూడా అక్రమార్కులు ఇష్టం వచ్చిన రీతిలో తవ్వేస్తూ వాగులు, వంకలను లూటీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. జిల్లాలో అధికారికంగా ఇసుక రీచ్‌లను గుర్తించకపోయినప్పటికీ అవసరాల పేరుతో రెవెన్యూ కార్యాలయాల వద్ద నామమాత్రపు రుసుం చెల్లించి పర్మిట్‌ల పేరుతో అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, ప్రాణహిత పరివాహక ప్రాంతమైన బెజ్జూరు, కౌటాల, దహెగాం, పెంచికలపేట, రెబ్బెన, సిర్పూర్(టి) తదితర మండలాల్లో ఈ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఆసిఫాబాద్ పెద్దవాగు మొదలుకుని దహెగాం మండలం ఎర్రవాగు వరకు స్మగ్లర్లు ముఠాలుగా ఏర్పడి దర్జాగా ప్రొక్లైనర్లు, డోజర్లతో ఇసుక దందాకు పాల్పడుతున్నట్లు ఇప్పటికే అనేక సందర్భాల్లో వెలుగు చూసింది. ఇదంతా బాహాటంగానే జరుగుతున్నప్పటికీ అటు మైనింగ్ అధికారులు కానీ, రెవెన్యూ సిబ్బంది కానీ, పోలీసు అధికారులు కానీ నియంత్రించకపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది. రెండు రోజుల క్రితం ఇదే తరహాలో ఆసిఫాబాద్ శివారులోని పెద్దవాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కింద పడి వాజీద్(20) అనే యువకుడు దుర్మరణం పాలైన సంఘటన పాఠకులకు విధితమే. ఇప్పటికీ అధికార యంత్రాంగం ఈ వ్యవహారంపై దృష్టి సారించడం లేదంటే జిల్లాలో ఇసుక దందా అధికారులకు ఏ స్థాయిలో జేబులు నింపుతుందో ఇట్టే ఊహించవచ్చు.

● పబ్లిక్ వర్క్స్ మాటున ఇసుక దందా..

ప్రస్తుతం జిల్లాలో మిషన్ భగీరథతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పనులు ముమ్మరంగా సాగుతుండడంతో కలెక్టర్ ఆయా అవసరాలకు ఇసుక తరలించుకోవచ్చని ఆదేశాలు ఇచ్చారు. సరిగ్గా దీన్ని అవకాశంగా మల్చుకున్న ఒకరిద్దరు కాంట్రాక్టర్లు తమ పనికి అవసరం పడిన పరిమాణం కంటే మూడు రెట్లు అధికంగా వాగుల నుంచి ఇసుకను వెలికి తీసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్‌లో ప్రస్తుతం టన్ను ఇసుకకు రూ.1200 నుంచి రూ.1500 వరకు ధర పలుకుతోంది. నిబంధనల ప్రకారం లారీలలో ఇసుక తరలించరాదన్న ఆదేశాల దృష్ట్యా అక్రమ ఇసుక తవ్వకం దారులు వ్యూహాత్మకంగా రూట్ మార్చి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రహస్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న డంప్‌లకు తరలిస్తున్నారు. అనంతరం అక్కడి నుంచి లారీల్లో ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా జిల్లాలో రెబ్బెన మండలంలోని గంగాపూర్, పులికుంట, కొండపల్లి వాగులతో పాటు దహెగాం మండలంలోని కల్వాడ ఎర్రవాగు, పెద్దవాగు, కౌటాల మండలంలోని ముత్తంపేట, తాట్‌పల్లి వాగులు, చింతలమానెపల్లి మండలంలోని రుద్రాపూర్, చింతలమానెపల్లి, కాగజ్‌నగర్ మండలంలోని రాస్పెల్లి, పెద్దవాగు, కెరమెరి మండలంలోని సాంగ్వీ, కైరి వాగు, సిర్పూర్(టి) మండలంలోని పెద్దబండ వాగుల నుంచి ఇసుక మాఫీయా పెద్ద ఎత్తున ఇసుకను వెలికి తీస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారమంతా సంబంధిత తహసీల్దార్‌లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లకు తెలిసినప్పటికీ ఇసుక సిండికేట్లు ముట్ట చెప్పే మామూళ్లకు ఆశ పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అధికారుల పని తీరుపై ఆరోపణలు ఎక్కువ అయిన సమయాల్లో మాత్రం ఒకటి రెండు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు చెబుతున్నారు. మరో వైపు పోలీసు అధికారులు కూడా ఈ గలీజు దందాలో భారీగానే దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కాగజ్‌నగర్ మండలంలోని రాస్పెల్లి వాగు, సిర్పూర్(టి)లో పెద్దబండ వాగు నుంచి తరలించిన ఇసుక

● భూగర్భ జాలాలు అడుగంటుతున్నాయి..



ఇసుకను తరలిస్తుడడంతో భూగర్భ జాలాలు అడుగంటి ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ పంచాయతీల్లో పన్నులు చెల్లించాల్సి ఉండగా ఒకటి రెండు సందర్భాల్లో పన్నులు చెల్లించి, అనంతరం ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికీ గండి పడుతోంది.

- పబ్బాల అయిలయ్య, కౌటాల

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు..



ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇసుక రవాణా కోసం తహసీల్దార్ కార్యాలయం నుంచి పర్మిట్‌లు పొంది ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకే ఇసుకను తరలించాలన్న నిబంధనలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుక తవ్వకాలు చేపట్టినా పర్మిట్‌లు లేకుండా ఇసుక తరలించినా కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తాం.

- పరిమళ్ భౌమిక్, తహసీల్దార్, ఆసిఫాబాద్

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరక్షించాలి

● జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్



మొక్క నాటుతున్న జేసీ అశోక్‌కుమార్

ఆసిఫాబాద్: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ ఉంటుందన్నారు. అడవులు అంతరించి పోవడంతో కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, అలాగే వాతావరణ మార్పులు చోటు చేసుకుని వర్షాలు సకాలంలో కురియడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుందని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, కార్యాలయాలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని కాపాడాలన్నారు. కార్యక్రమంలో డీటీఓ నీలకంఠం, ఏఓ సూరిబాబు, హర్టికల్చర్ అధికారులు భాష, నదీం, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ రఫతుల్లా, సౌకత్‌ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో తరగతులు ప్రారంభించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుబిడే రాకేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కాగజ్‌నగర్: నూతన కేజీబీవీలో తరగతులు వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుడిడే రాకేష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నూనతంగా ఏర్పాటు చేసిన ఇంగ్లీషు మీడియం కేజీబీవీలో తరగతులు వెంటనే ప్రారంభించాలన్నారు. నూతన మండలాలకు లింగాపూర్, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట ఇంగ్లీషు మీడియం కేటాయించి 6, 7 తరగతులకు అడ్మిషన్లు కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయికృష్ణ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేజీబీవీలో బోధంచటానికి ఉపాధ్యాయులను కూడా నియమించలేదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి జాప్యం జరుగుతుండటంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి ఉపాధ్యాయులను వెంటనే నియమించి తరగతులు జరిగేట్టు తగిన చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆసిఫాబాద్: విద్యారంగంలో నెలకన్నొ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించి మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలను నిర్మించాలని, మహిళా డిగ్రీ కళాశాలకు భవనం నిర్మించాలని, కేజీబీవీల ఎస్ఓల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, రాజ్‌కుమార్, శ్రావణ్, చంద్రశేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి'



పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఆసిఫాబాద్: తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారిణి సావిత్రి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా తమ తమ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు, బాలింతలకు తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో సీడీపీఓ రాజేశ్వరి, వైద్యా ఆరోగ్య సిబ్బంది సరోజ, రాధిక, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

హక్కుల కోసం సంఘటితంగా పోరాడుతాం

● రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవ్ రావు



రేషన్ డీలర్ల జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు

కాగజ్‌నగర్: హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడుతామని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు అన్నారు. బుధవారం స్థానిక సంతోష్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నిత్యవసర సరుకులు ప్రజలకు సక్రమంగా పంపిణీ చేస్తున్నప్పటికీ తమపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. ప్రధానంగా గతంలో 9 సరుకులను పంపిణీ చేసే వాళ్లమన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కేవలం మూడు సరుకులను మాత్రమే పంపిణీ చేస్తోందన్నారు. దీంతో డీలర్లకు వచ్చే కమీషన్ పూర్తిగా తగ్గి పోయిందన్నారు. దీంతో డీలర్ల భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. కనీసం రేషన్ డీలర్ల దుకాణం నడిపేందుకు కూడా డబ్బులు చాలటం లేదన్నారు. చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నట్టు వివరించారు. జిల్లాలో 275 మంది డీలర్లు పని చేస్తున్నట్టు వివరించారు. ఎలాంటి ఆధారం లేకుండా ప్రధానంగా నిత్యవసర సరుకులు సరఫరా చేస్తూ తాము బతుకుతున్నామన్నారు. ఇంతటి దైన్య స్థితిలో ఉన్నప్పటికీ తమపై ప్రభుత్వం కరుణచూపటం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శేషగిరి రావు మాట్లాడుతూ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో రేషన్ డీలర్లకు నెలకు రూ.25వేలు జీతం ఇస్తున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో డీలర్లకు ఎలాంటి భవిష్యత్తు లేకుండా పోతోందన్నారు. ఫలితంగా ఈ విషయంలో భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్న అంశంపైనే ప్రధానంగా సమావేశం ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రత్యామ్నాయ దిశగా చర్యలు చేపడుదామా..? ఎలాంటి నిర్ణయాలు చేపట్టాలన్నా ప్రతి డీలర్ కూడా స్పష్టమైన తమ వివరణ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా అందరికి పెను భారంగా ముప్పు వాటిల్లే అవకాశాలున్నాయన్నారు. అంతా సకాలంలో కలిసి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు డీలర్లు మాట్లాడుతూ డీలర్ల భవిష్యత్తు విషయంలో సంఘాలన్నీంటిని పక్కన పెట్టి ఏకతాటిపైకి వచ్చి కలిసి కట్టుగా ఆందోళన బాట పట్టాలన్నారు. ఇందుకు దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆసన్, రాపర్తి నరసింహస్వామి, జాడి ఆత్మరాం, వివిధ మండలాల అధ్యక్షులు శ్రీను, నారాయణ, లాను, ప్రకాష్, పైడి ప్రకాశ్ పాల్గొన్నారు.

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. ‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. ‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనెన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. ‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. ‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

		13) ఎ	20) బి	27) సి	34) సి
1) సి	7) సి	14) డి	21) సి	28) సి	35) ఎ
2) డి	8) ఎ	15) బి	22) డి	29) బి	36) బి
3) బి	9) డి	16) డి	23) డి	30) డి	37) బి
4) సి	10) ఎ	17) బి	24) బి	31) బి	38) డి
5) డి	11) సి	18) సి	25) బి	32) ఎ	39) సి
6) సి	12) డి	19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}(a^{-12}) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% » 54%

4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% » 64%

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile		Laptop
+ 25%		− 15%
	+5%	
[5−(−15)] = 20%		[25 −5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
